క్లుప్తంగా

పుస్తకావిష్కరణ



నెల్లూరు (టౌన్): నగరంలోని డీకేడబ్ల్యూ ప్రభుత్వ మహిళా కళాశాలలో జువాలజీ, ఆక్వా కల్చర్ విభాగాల విద్యార్థుల ఆధ్వర్యంలో రూపొందించిన ష్రింప్ ప్రాసెసింగ్ టెక్నాలజీ పుస్తకాన్ని కళాశాల ప్రిన్సిపల్ గిరి బుధవారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులు ఆరు నెలల ఇంటర్నల్‌షిప్‌లో నేర్చుకున్న అంశాలతో జువాలజీ హెచ్‌ఓడీలు శ్రీరంజని, సీహెచ్ రమాదేవి ఆధ్వర్యంలో విద్యార్థిని మనోజ్ఞ 'ష్రింప్ ప్రాసెసింగ్ టెక్నాలజీ' పుస్తకాన్ని రచించి ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. ఈ పుస్తకం విద్యార్థులతో పాటు ష్రింప్ పరిశ్రమలకు కరదీపికలా ఉపయోగపడుతుందన్నారు. జువాలజీ అధ్యాపకులు స్వాతి, పీఆర్వో జోజి పాల్గొన్నారు.

జై భారత్ జిల్లా కోఆర్డినేటర్‌గా సాగర్



నెల్లూరు సిటీ: జై భారత్ పార్టీ జిల్లా కో ఆర్డినేటర్‌గా గాజుల సాగర్‌ను నియమించి బాధ్యతలు అప్పగించినట్లు ఆ పార్టీ వ్యవస్థాపకుడు జేడీ లక్ష్మీనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ లక్ష్మీ నారాయణ యువతను రాజకీయంగా ప్రోత్సాహించాలనే ఉద్దేశంతో తనకు బాధ్యతలు అప్పగించారని తెలిపారు. జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఘనంగా రాజనాల జయంతి

నెల్లూరు(బృందావనం): ప్రముఖ సినీనటుడు రాజనాల కాళేశ్వరరావు శత జయంతిని పురస్కరించుకుని ఏవీకే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం 100 మంది పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు కేతా సుబ్బారావు మాట్లాడుతూ నెల్లూరుకు చెందిన రాజనాల తన విలక్షణ నటనతో నాలుగు దశాబ్దాల పాటు వివిధ భాషల్లో వందలాది చిత్రాల్లో నటించి మెప్పించారని తెలిపారు.

వేమిరెడ్డికి సత్కారం



నెల్లూరు(దర్గామిట్ట): వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని నగరంలోని ఆయన నివాసంలో పలువురు నాయకులు బుధవారం కలిశారు. వేమిరెడ్డిని శాలువాలతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వేమిరెడ్డిని కలిసిన వారిలో సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, ఏపీ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ చిరంజీవిరెడ్డి, పార్టీ జిల్లా ట్రెజరర్ రవీంద్రరెడ్డి, వినోద్‌రెడ్డి ఉన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నెల్లూరు సిటీ: ఏపీ విశ్రాంత ఉపాధ్యాయుల సంఘ క్యాలెండర్‌ను నగరంలోని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ కార్యాలయంలో జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు బుధవారం ఆవిష్కరించారు. సంఘ నాయకులు సుధాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, పరమేశ్వరరెడ్డి, ఓబులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమావేశం

నెల్లూరు(బృందావనం): పురమందిరంలోని వర్ధమాన సమాజం హాల్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘ జిల్లా శాఖ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. సీనియర్ పెన్షనర్లను ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఐ లక్ష్మీ నారాయణ, పీ వెంకయ్య, గోపాలకృష్ణ, ఎన్వీ రమణారెడ్డి పాల్గొన్నారు.

సన్మానం



నెల్లూరు(దర్గామిట్ట): నగరంలోని జగనన్న భవన్‌లో వైఎస్సార్ విద్యార్థి విభాగం నేత షేక్ హాజీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించి గజమాలతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కమల్, ఖలీల్, సికో, సాయికమల్, సమీవుల్లా పాల్గొన్నారు.

మైనార్టీలకు ప్రాధాన్యం

నెల్లూరురూరల్: గతంలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీ పాలనలో ముస్లిం మైనార్టీలకు అధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందని వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ నిజాముద్దీన్ పేర్కొన్నారు. రూరల్ నియోజకవర్గంలోని 25వ డివిజన్ బుజబుజనెల్లూరు, సమతానగర్‌లో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ కోటేశ్వరరెడ్డితో కలిసి నిజాముద్దీన్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిని వివరించే బోర్డును ఆవిష్కరించారు. డివిజన్ అధ్యక్షుడు నవాబ్‌జాన్, మాజీ ఎంపీటీసీ ఖాదర్‌బాషా, మురళి, కృష్ణంరాజు, మౌలాబాషా పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా అర్హులందరికీ పింఛన్లు

- నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్



పెంచిన పింఛన్ నగదును అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పార్టీలకతీతంగా 66 లక్షల మందికి పింఛన్లు అందజేస్తున్నట్లు నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్ తెలిపారు. బుధవారం వైఎస్సార్ పింఛన్ కానుక రూ.3వేలు పెంపు ఉత్సవాల్లో భాగంగా నగరంలోని సంతపేట, ఈద్గామిట్ట వద్ద 49,50వ డివిజన్లకు సంబంధించిన లబ్ధిదారులకు పెంచిన మొత్తాన్ని ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో 38 లక్షల మందికి పింఛన్ అందజేయగా, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ పింఛన్లు అందజేస్తున్నామని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అంచెలంచెలుగా పింఛన్‌ను రూ.3 వేలకు పెంచి జగనన్న మాట నిలబెట్టుకున్నారని వివరించారు. గతంలో జన్మభూమి కమిటీల సిఫార్సు మేరకు పింఛన్లు అందజేయగా, ప్రస్తుతం సచివాలయ, వలంటీర్ వ్యవస్థల ద్వారా అర్హులందరికీ ఇంటి వద్దే పింఛన్లు అందజేస్తున్నామని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం వస్తే వలంటీర్లను తొలగిస్తామని చెబుతున్నారని, వారిని తొలగిస్తే నేరుగా ఇంటికి వచ్చి పింఛన్లు అందజేసే పరిస్థితి ఉండదన్నారు. మళ్లీ నాయకుల ఇళ్ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఎలాంటి ప్రభుత్వం కావాలో ప్రజలందరూ ఆలోచించుకోవాలన్నారు. ఎన్నికల వస్తుండడంతో ప్రతిపక్ష నాయకులు అబద్ధపు హామీలతో ప్రజల ముందుకొస్తున్నారని, వారిని నమ్మి మోసపోకుండా రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తూ సంక్షేమ పథకాలు అందిస్తున్న జగనన్నను మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్‌అహ్మద్, కార్పొరేటర్లు వందవాశి రాజేశ్వరి, పొట్లూరి రామకృష్ణ ఆచారి, గుంజి జయలక్ష్మి, షేక్ అస్మ, ఏపీ ఆగ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొణిదల సుధీర్, ముస్లిం మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు షేక్ సిద్ధిక్, తదితరులు పాల్గొన్నారు.

అవ్వాతాతల మోముల్లో చిరునవ్వు నింపిన జగనన్న



21వ డివిజన్‌లో వృద్ధురాలికి పింఛన్ నగదు అందజేస్తున్న కార్పొరేటర్ మొయిళ్ల గౌరి

నెల్లూరు(బారకాసు): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ పింఛన్ మొత్తాన్ని రూ.3 వేలకు పెంచి అవ్వాతాతల మోముల్లో చిరునవ్వు నింపారని 21వ డివిజన్ కార్పొరేటర్ మొయిళ్ల గౌరి పేర్కొన్నారు. రూరల్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి, ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి సూచనల మేరకు నగరంలోని 21వ డివిజన్‌లోని పెంచిన పెన్షన్ నగదును లబ్ధిదారులకు బుధవారం ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వంద శాతం నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. నూతన సంవత్సరంలో పింఛన్ నగదును పెంచి అవ్వాతాతల్లో ఆనందం నింపారన్నారు. ఇకపై ప్రతినెలా వైఎస్సార్ పెన్షన్ కానుక కింద రూ.3వేలు అందజేయనున్నట్లు తెలిపారు. జేసీఎస్ ఇన్‌చార్జి మొయిళ్ల సురేష్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్లు పెంచలనరసారెడ్డి, రాజారెడ్డి, సుబ్బారావు, మాల్యాద్రి, వలంటీర్లు పాల్గొన్నారు.

నారాయణవి డూప్ షోలే

- నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్



46వ డివిజన్‌లో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): ఎన్నికల సమయంలో మీకు నేనున్నాంటూ నారాయణ డూప్ షోలు చేస్తారని, ఆ తర్వాత ఆయన ఇంటి గేటు వరకు కూడా ప్రజలు వెళ్లలేని పరిస్థితి వస్తుందని నగర ఎమ్మెల్యే పీ అనిల్‌కుమార్ పేర్కొన్నారు. నగరంలోని 46వ డివిజన్ బృందావనంలో తిరుపూర్‌కాటన్ బజార్ నుంచి మెడ్ బజార్ వరకు రూ.37 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్లకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ 45, 46వ డివిజన్ల పరిధిలోని పొగతోట, బృందావనం ప్రాంతాల్లో న్యూటాకీస్ నుంచి విజయమహల్ గేటు వరకు, దానికి అనుసంధానంగా ఉన్న రెండు సమాంతర రోడ్లు, సండే మార్కెట్ రోడ్డు, బృందావనంలోని రోడ్లను మరో నెల రోజుల్లో పూర్తి చేస్తామన్నారు. ఈ నెల 15 నుంచి బృందావనంలో రోడ్లు, డ్రెయిన్ల పనులు చేపడుతామన్నారు. రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణ సమయంలో రోడ్లపైకి వచ్చిన భవనాల మెట్లను తొలగించాల్సి వస్తుందని ప్రజలు సహకరించాలని కోరారు. ప్రజలకు దగ్గరగా ఉన్నానని నారాయణ మాట్లాడుతున్నారని, ఈ నాలుగున్నరేళ్లలో ఏ మాత్రం దగ్గరగా ఉన్నారో నగర ప్రజలందరికీ తెలుసునన్నారు. ఎక్కడ చిన్నచిన్న స్కూళ్లు ఉన్నాయో ఆయా ప్రాంతాల్లో నారాయణ స్కూళ్లు పెట్టి వాటిని నాశనం చేశారని ఆరోపించారు. నారాయణ మెడికల్ కళాశాలలో ఆడబిడ్డలు ఆత్మహత్య చేసుకున్నా వారిని చూసేందుకు కూడా వెళ్లలేదన్నారు. ఏ ఒక్క కుటుంబాన్ని పరామర్శించిన దాఖలాలు లేవన్నారు. ఈ విషయంపై అనేకమార్లు పత్రికా ముఖంగా ప్రశ్నించినా ఇప్పటి వరకు సరైన సమాధానం మాత్రం నారాయణ చెప్పలేకపోయారన్నారు. అలాంటి మానవత్వం లేని మనిషిని ఎన్నుకుంటారా..? అని పశ్నించారు. ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డిప్యూటీ మేయర్ ఎండీ ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ వేలూరు మహేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యం



జనార్దన్‌రెడ్డికాలనీలో రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యురాలు



జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని పరిశీలించి సూచనలు చేస్తున్న అదనపు కమిషనర్ శర్మద

నెల్లూరు(బారకాసు): ఆరోగ్య ఆంధ్రప్రదేశే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని కార్పొరేషన్ అదనపు కమిషనర్ శర్మద పేర్కొన్నారు. నగరంలోని చాకలివీధి, కోటమిట్ట, మల్లికార్జునపురం, రామచంద్రాపు రం, రామ్మూర్తినగర్, ఆకుతోట, చంద్రమౌళినగర్, అల్లీపురం ప్రాంతాల్లోని వార్డు సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 శిబిరాలను బుధవారం నిర్వహించారు. ఈ శిబిరాలను అదనపు కమిషనర్ పర్యవేక్షించి సూచనలు చేశారు. ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తూ ఇంటి వద్దే మెరుగైన వైద్యసేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. తొలి విడతగా నిర్వహించిన ఆరోగ్య సురక్ష శిబిరాలకు విశేష స్పందన లభించిందన్నారు. ఇప్పుడు మరో పర్యాయం మరింత సమగ్ర వైద్యసేవలు అందివ్వడానికి ఆరోగ్యసురక్ష శిబిరాలు నిర్వహిస్తున్నారని వివరించారు. వైద్యసేవలను ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. వార్డు వలంటీర్లు తమ పరిధిలోని గృహాల వారికి అవగాహన కల్పించాలని సూచించారు. పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో వైద్య శిబిరం నిర్వహించే తేదీలను ప్రజలకు తెలియజేసి సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు. అనంతరం వైద్యసేవలు అందిస్తున్న తీరును పరిశీలించారు. వార్డు వలంటీర్లు, హెల్త్ కార్యదర్శులు, వైద్యాధికారులు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరు(వీఆర్సీసెంటర్): జనార్దన్‌రెడ్డికాలనీలోని వైఎస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. 53వ డివిజన్ పరిధిలోని 130 మంది రోగులకు వైద్యులు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. కార్పొరేటర్ దేవరకొండ సుజాత, ఆర్ఐ కృష్ణకుమార్, డాక్టర్ మానస, వైద్యసిబ్బందితో పాటు 53వ డివిజన్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి చర్యలు



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు(దర్గామిట్ట): కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో కలెక్టర్ హరినారాయణన్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2023 డిసెంబర్ 9వ తేదీ వరకు స్వీకరించిన అభ్యంతరాలను జనవరి 12వ తేదీలోగా పరిశీలించి స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందిస్తామని తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్లను పూర్తిస్థాయిలో నియమించుకోవాలని సూచించారు.

అన్ని వసతులు కల్పించండి

రాబోయే పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలకు కౌంటింగ్ కేంద్రాలుగా ఎంపిక చేసే కళాశాలల్లోని స్ట్రాంగ్‌రూములు, కౌంటింగ్ హాళ్లలో అన్ని వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని నెల్లూరు ఆర్డీఓ మలోలను కలెక్టర్ ఎం హరినారాయణన్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో కౌంటింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి, జేసీ రోణంకి కూర్మనాథ్‌తో కలిసి అధికారులతో చర్చించారు. కౌంటింగ్ కేంద్రాల్లో విద్యుత్, సీసీ కెమెరాలు, బ్యారికెడ్ల ఏర్పాటు తదితర అంశాలపై సూచనలు చేశారు. డీఆర్‌ఓ లవన్న, డీఎస్పీలు వీరాంజనేయరెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటరమణ, కోటారెడ్డి, ఎలక్షన్ సెల్ అధికారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీకి చర్యలు

జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు గురువారం సాయంత్రంలోగా పౌష్టికాహారం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం హరినారాయణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రాత్రి కలెక్టర్ వెబెక్స్ ద్వారా జిల్లా, మండలాధికారులతో అంగన్‌వాడీ కేంద్రాలకు సరుకుల సరఫరా, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆడుదాం ఆంధ్రా, జగనన్నకు చెబుదాం, తదితర అంశాలపై సమీక్షించారు. కొత్త ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల జారీపై ఎంపీడీఓలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రాణప్రతిష్ఠ పూజలు



నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరిదేవి ఆలయంలో నూతన పంచలోహ ఉత్సవ మూర్తి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా రెండోరోజు బుధవారం విశేషాభిషేకాలు, ప్రాణ ప్రతిష్ఠ పూజలు, హోమాలు నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొన్నారు. అలాగే రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానానికి సంబంధించి అమ్మవారి ముఖచిత్రంతో తొలిసారి రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రత్నంజయరామ్, సన్నపురెడ్డి పెంచలరెడ్డి, ఈఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరిక నోటీసు

మా కక్షిదారుడైన నెల్లూరు జిల్లా, నెల్లూరు సిటి, పోస్టల్ కాలనీ వాస్తవ్యుడైన **కొండూరు సుబ్బారెడ్డి కుమారుడు కొండూరు హరినారాయణరెడ్డి** గారి సంజాయిషీ మేరకు యావన్మందికి యిందుమూలముగా తెలియజేయునది యేమనగా ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని మా కక్షిదారుడు **తే 30-1-1986 మరియు 7-2-1986 రెండు రిజిష్టరు విక్రయ పత్రముల** ద్వారా కొనుగోలు చేసుకొని సంపూర్ణ హక్కు భుక్తములతో తన స్వాధీనానుభవములో వుంటూ వున్నది. సదరు భూమిని గురించి కొందరు భూకబ్జాదారులు కబ్జా చేయుటకు ప్రయత్నించి విఫలం చెందియున్నారు. యిట్లుండగా సదరు భూమిని గురించి ప్రస్తుతం, నెల్లూరు సిటి, సంజయ్‌గాంధీనగర్ వాస్తవ్యుడు **కేశవులు కుమారుడు టి.కె.నారాయణమూర్తి** అనునతను సదరు బూమి తనదేనని యితరులను మభ్యపెడుతూ యిండ్ల ప్లాట్లు రూపములో అమ్మజూపుటకు మిక్కిలిగా ప్రయత్నించుచున్నట్లు మా కక్షిదారునికి రూఢీగా తెలియుచున్నది. డెవలప్‌మెంట్ అగ్రిమెంట్లు కూడా సృష్టించుకున్నట్లు తెలియుచున్నది. సదరు భూమిపై మా కక్షిదారునికి తప్ప యితరులెవ్వరికిని యెలాంటి హక్కు లేదు. సదరు ఆస్థిని గురించి మా కక్షిదారుని ప్రమేయము లేకుండా ఎవరైననూ ఎటువంటి లావాదేవీలు జరిపిననూ అట్టివి ఎంతమాత్రము చెల్లనేరవు. మరియు అట్టివారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొనబడునని యిందుమూలముగా యావన్మందిని హెచ్చరించడమైనది.

ఆస్థి షెడ్యూలు

నెల్లూరు రిజిస్ట్రేషన్ జిల్లా, నెల్లూరు సబ్‌రిజిస్ట్రేషన్ - నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్‌లోని నెల్లూరు సిటి - నెల్లూరు బిట్-1, పొదలకూరు రోడ్డు యేరియా, సంజయ్‌గాంధీనగర్, సర్వే నెం.1954 లోని య.01.20 ట్లు మెట్ట భూమి, ప్రస్తుతం యిండ్ల ప్లాట్లు రూపములో వున్నవి. **యిందుకు హద్దులు :- తూర్పు**: 40 అడుగుల రోడ్డు, **దక్షిణం**: యిందూరు వెంకయ్య స్థలం, **పడమర**: బెజవాడ లక్ష్మీకాంతమ్మ స్థలం, **ఉత్తరం**: యంత్రపల్లి సుబ్బయ్య స్థలం.

పి.హర్షవర్ధన్ రెడ్డి B.A., L.L.B.,
అడ్వకేట్, రామ్మూర్తినగర్, నెల్లూరు. సెల్: 94402 42656

సావిత్రిబాయి గొప్ప దార్శనికురాలు



డీఈఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న బీటీఏ ఉపాధ్యాయులు



కొండాయపాళెం స్కూల్‌లో..



పూలే దంపతులకు నివాళులర్పిస్తున్న జడ్జి జింకారెడ్డి శేఖర్

- జిల్లా జడ్జి జింకారెడ్డి శేఖర్

నెల్లూరు (వేదాయపాళెం): సావిత్రిబాయి పూలే గొప్ప దార్శనికురాలు అని ఉమ్మడి నెల్లూరు జిల్లా వినియోగదారుల కోర్టు న్యాయమూర్తి జింకారెడ్డి శేఖర్ పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా మినీ బైపాస్‌రోడ్డులోని జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలకు బుధవారం ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి మహిళా ఉపాధ్యాయినిగా సావిత్రిబాయి స్త్రీ విద్య కోసం చేసిన కృషి ఎనలేనిదన్నారు. బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహిళా నాయకురాలు సావిత్రిబాయిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పూలే విగ్రహాల ఆవిష్కరణకర్త అరంబాకం చంద్రశేఖర్, ఏపీ బీసీ చైతన్య సమితి జిల్లా అధ్యక్షుడు భరత్, బీసీ నాయకులు సింగ్, అక్కుల శ్రీరామ్‌కుమార్, భాస్కర్, చిన్నస్వామి పాల్గొన్నారు.

- చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ నాయకులు మనూరు భాస్కర్, గుంజి దయాకర్, కటికాల వెంకటేశ్వర్లు, ఆర్ అంకయ్య, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.
- ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దేవరాల సుబ్రహ్మణ్యంయాదవ్ ఆధ్వర్యంలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు పలమాల శ్రీహరిరావు, కొమరిక విజయమ్మ, కాకు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.
- ఆటోనగర్‌లోని ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల (మైనార్టీ బాలురు)లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రిన్సిపల్ కే మురళీకృష్ణ పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయినులను సత్కరించారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీహరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- నగరంలోని విక్రమ్‌నగర్‌లోని సీమాంధ్ర బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే విగ్రహానికి సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా నేతలను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. బీసీ సంక్షేమ సంఘ నాయకులు ఉమామహేశ్వరి, సునీత, మురళి, శ్రీనివాసులు, మాధవరాజు, దయాకర్‌యాదవ్, జయరామరాజు, సునీల్, బ్రహ్మయ్య, బాషా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

నెల్లూరు (టౌన్): సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకుని బహుజన్ టీచర్స్ అసోసియేషన్ నెల్లూరు నగర శాఖ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి పూలే విగ్రహానికి జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ టీ మమత పూలమాల వేసి నివాళులుర్పించారు. బీటీఏ రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, జిల్లా మహిళా కార్యదర్శి వాణి , నగరాధ్యక్షుడు షేక్ ఖాజా రహ్మతుల్లా , రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ పల్లం వేణుగోపాల్ , రాష్ట్ర కార్యదర్శులు బిక్కి భాస్కరయ్య, కోనేటి తిరుపతయ్య , జిల్లా ఉపాధ్యక్షులు స్వర్ణ రమేష్, ప్రచార కార్యదర్శి కోలా కిరణ్, ప్రధాన కార్యదర్శి తలారి మల్లికార్జున్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంచల ప్రసాద్, నగర ఉపాధ్యక్షుడు మురళి రమేష్, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

- కొండాయపాళెం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. బాలభవన్ డైరెక్టర్ సుభద్రాదేవి ముఖ్యఅతిథిగా హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రామయ్య పాల్గొన్నారు.
- నెల్లూరు(వీఆర్సీసెంటర్): వెంకటేశ్వరపురంలోని నగరపాలక ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి చిత్రపటానికి ప్రధానోపాధ్యాయిని మంజులవాణి పూలమాల వేసి నివాళులర్పించారు. సావిత్రీబాయి సామాజిక సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.
- నెల్లూరురూరల్: రూరల్ మండలంలోని అక్క చెరువుపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి చిత్రపటానికి హెచ్ ఎం వసంత లక్ష్మి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పూలే సేవలను కొనియాడారు. సావిత్రిబాయి వేషధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ నేతలు



నివాళులర్పిస్తున్న బీసీ సంక్షేమ సంఘ నేతలు



ఏపీ మైనార్టీ గురుకుల పాఠశాలలో..



సీమాంధ్ర బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ కార్యాలయంలో..



వెంకటేశ్వరపురం ఉన్నత పాఠశాలలో..



అక్క చెరువుపాడు పాఠశాలలో..

హెచ్చరిక నోటీసు
(TO WHOM SO EVER IT MAY CONCERN)

నా కక్షిదారురాలయిన **సిద్ధారెడ్డి అలియాస్ సిద్ధపరెడ్డి నిరూష భర్త ముచ్చాల దినేష్‌రెడ్డి** గారి సంజాయిషీ మేరకు ఇందుమూలంగా యావన్మందికి తెలుపడమేమనగా **శ్రీమతి చిట్టే అనూష భర్త రఘువర్ధన్** ప్రస్తుత నివాసం **D.No.37/10/568** సరస్వతినగర్, నెల్లూరు కాపురస్తురాలు ఆస్తి లోగా నా కక్షిదారురాలు పేరుటికి అగ్రిమెంటు వ్రాయించి ఇచ్చి ఉండి అందుకు గాను **అడ్వాన్స్ ఒక కోటి రూపాయలు** తీసుకొని ఉండి కొరవ విక్రయధనం తీసుకొని రిజిస్టర్ విక్రయపత్రం వ్రాయించి ఇవ్వకుండ కాలయాపన చేయుచుండగా నాక్షిదారురాలు షెడ్యూలు దాఖల **ఆస్థిపై మహారాజశ్రీ నెల్లూరు 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో O.S.No.113/2023** దావా దాఖలు చేసి అందులో క్రింది ఆస్థిని ఏ విధమైన పరాధీనములు చేయకుండా ఉత్తర్వులు కోరుచూ పిటిషన్ **I.A.No.265/2023** దాఖలు చేసి ఉన్నారు. సదరు ఆస్తిపై నా కక్షిదారురాలు తప్ప మరి **ఏ విధమైన పరాధీనములు కాని విక్రయ అగ్రిమెంట్‌లు రాయబడలేదు.** సదరు ఆస్థిపై ఏ విధమైన లావాదేవీలు కానీ విక్రయ అగ్రిమెంట్‌లు కాని మరి ఏ ఇతరమైన పత్రములు కాని పొందినను అవి చెల్లనేరవని నా కక్షిదారురాలుని బద్ధగించవని మరియు ఆమె తీసుకొనబోవు సివిల్, క్రిమినల్ కేసులకు బాధ్యులు అవుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఆస్థి షెడ్యూలు

SPSR Nellore District, Nellore Registration District, Stonehousepet Sub Registration, within Nellore Municipal Corporation, Bit-2 area, Saraswathi Nagar area, Old Ward No.27/2, New Ward No.27/3, Old D.No.812, New D.No.27-10-568, RCC House init Northern portion in Sy.No.562 by part plot No.41, in an extent of 26 ankanams or 208 Sq. Yards of vacant site (wherein presently a house was constructed as per the recitals of agreement of sale dt.07-06-2023) bounded on :- **East** : Road (Linear measurement 34 feet), **South** : Own Compound wall of Vellaturu Ramakrishna Rao, in Plot No.40 old D.No.27/3/812, New D.No.27-10-568, (linear measurement 55 feet), **West** : Own Compound wall of Plot No.32 (linear measurement 34 feet), **North** : Own Compound wall of Y.Srinivasulu Reddy in Plot No.42 (linear measurement 55 feet). In the above boundaries in an extent of 26 ankanams or 208 Sq. Yards empty site with all easementary rights.

పిడూరు నాగేశ్వరరావు B.Sc., B.L.,
Dr. S.సురేష్ బాబు M.Com., Ph.D., L.L.B.,
అడ్వకేట్, 104, అపార్ట్‌మెంట్స్, దర్గామిట్ట, నెల్లూరు. సెల్: 63017 12523